జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 30 | డిసెంబర్ | 2025 • పేజీలు : 8



## గిరిజన విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు
# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం, డిసెంబర్ 29 ,ప్రజాజ్యోతి :** గిరిజన గ్రామాలలో ఉదయం పూట దట్టమైన పొగ మంచు కమ్ముకుంటున్నందున గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థినీ విద్యార్థుల పట్ల వార్డెన్, హెచ్ ఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉదయం పూట పిల్లలు బయటికి వచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో

మిగతా 2 లో...

## రాజకీయ జోక్యానికి...
# పరాకాష్ట...

7 లో..

- సింగరేణి భవన్ లో యాజమాన్యం లేని సమావేశం
- అధికార సీట్లో ఐఎన్ టీయూసీ యూనియన్ నేతలు...
- ఇది రాజకీయ జోక్యానికి పరాకాష్టగా అభివర్ణిస్తున్న విశ్లేషకులు
- జీఎం (కోఆర్డినేషన్) స్థాయి అనుమతులేకుండా సాధ్యమేనా?
- అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పూర్తిస్థాయి సహకారమేనా?
- 'ఇది కార్మిక ఉద్యమం కాదు... రాజకీయ ఆధిపత్యం' – రియాజ్ అహ్మద్
- 'ఐఎన్ టీయూసీ నేతల తీరుకు ఇది పరాకాష్ట' – మిర్యాల రాజిరెడ్డి
- 'అనైతికం, అదుపుతప్పిన పాలనా' – సీతారామయ్య
- సంబంధిత అధికారులపై చర్యలకు డిమాండ్



"సింగరేణి భవన్ లోని అత్యున్నత కాన్ఫరెన్స్ హాల్ లో కనిపిస్తున్న ఈ దృశ్యంలో యాజమాన్యం నిర్వహించిన సమావేశం ఏదీ లేదు. అక్కడ కూర్చున్నది సంస్థ చైర్మన్ స్థాయి అధికారి కాదు, డైరెక్టర్ (పా) స్థాయి అధికారి అసలు కానే కాదు. అక్కడ దర్జాగా కూర్చొని ముచ్చటిస్తున్న వాళ్ళు ఒక ప్రాతినిధ్య ఐఎన్ టీయూసీ ట్రేడ్ యూనియన్ కు చెందిన నేతలు, వారి అనుచరులే. సింగరేణి పరిపాలనకు కేంద్రబిందువైన నడిమధ్య కాన్ఫరెన్స్ హాల్ లోని ఈ దృశ్యం.. సంస్థలో రాజకీయ జోక్యం ఏ స్థాయికి చేరిందో చెప్పే బలమైన సంకేతంగా మారిందని కార్మిక వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి."

• భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,

- లైసెన్స్ లు లేకుండానే చిల్లర కౌంటర్లు కొనసాగింపు?
- తనిఖీలు చేసి జరిమానాలు విధించిన మారని పంథా!
- అధికారులకు పరోక్ష బెదిరింపులు?
- మార్కెట్ యార్డుకు ఆర్థికంగా సహకరించని వైనం
- గతంలోనే మార్కెట్ ను బ్రతికించండని వ్యాపారులను కోరిన ఎమ్మెల్యే
- చిల్లర కౌంటర్ల వల్ల మార్కెట్ యార్డుకు భారీగానే నష్టం రానున్నదా!



## చిల్లర కౌంటర్లపై...
# అధికారుల కోరడ!

2 లో..





8 లో..

# అలలపై నా స్వామి!

- భద్రగిరిలో వైభవంగా తెప్పోత్సవం
- ఊరేగింపుగా గోదావరి తీరానికి రామయ్య
- వేదమంత్రోచ్ఛరణలతో హంస వాహనంలో వేంచేపు
- సాయంత్రం 6-01 గంటలకు మొదలైన వేడుక
- గంటపాటు కొనసాగిన జలవిహారం
- గోదావరి తీరానికి పోటెత్తిన భక్తులు

# గిరిజన విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, హెచ్ ఎంటీసీ ఉదయ్ కుమార్ ,ఏపీఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డి ఎం జి సి సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన, నరేందర్, జోగారావు, భార్గవి, మమత పాల్గొన్నారు.

## బాలినేనిని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**కొత్తగూడెం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో ఇటీవల తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావును సోమవారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య స్థితి గతులపై అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## చార్లెస్ విజయకుమార్ కు ఘన సన్మానం




**ఇల్లందు టౌన్, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:** మేరీ సౌండ్స్ 30 ఏళ్ల జర్నీ వేడుకలను సోమవారం ఖమ్మంలోని కిరాణం, జాగిరి మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మేరీ సౌండ్స్ 30 ఏళ్ల ప్రస్థానంలో వారికి సహకరించిన సన్మాన కార్యక్రమంలో భాగంగా కొండా చార్లెస్ విజయ కుమార్ ను నిర్వాహకులు శాలువా, పూలమాల, మెమెంటో తో సన్మానించారు. కొండా చార్లెస్ విజయకుమార్ సన్మానం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.




# చిల్లర కౌంటర్లపై... అధికారుల కోరడ!

- లైసెన్స్ లు లేకుండానే చిల్లర కౌంటర్లు కొనసాగింపు?
- తనిఖీలు చేసి జరిమానాలు విధించిన మారని పంథా!
- అధికారులకు పరోక్ష బెదిరింపులు?
- మార్కెట్ యార్డుకు ఆర్థికంగా సహకరించని వైనం
- గతంలోనే మార్కెట్ ను బ్రతికించండని వ్యాపారులను కోరిన ఎమ్మెల్యే
- చిల్లర కౌంటర్ల వల్ల మార్కెట్ యార్డుకు భారీగానే నష్టం రానున్నదా!

**ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:** సాధారణంగా ఏలాంటి వ్యాపారం చేసినా కానీ దానికి ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. అంతేకాకుండా ఆ వ్యాపారం ద్వారా ప్రభుత్వానికి కొంత ఆర్థిక వనరులు సమకూరడం జరుగుతుంది. అనుమతులు లేకుండా దర్జాగా వ్యాపారం కొనసాగిస్తున్న చిల్లర కౌంటర్ల నిర్వాహకులపై సంబంధింత వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధికారులు తనిఖీలు చేసి జరిమానాలు విధిస్తున్నా కానీ వారి వైఖరి మారడం లేదు. పైగా అధికారులకు ఫోన్లు చేసి పరోక్ష బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలానే కొనసాగితే విధుల పట్ల అంకిత భావంతో.. ఆ శాఖకు న్యాయం చేయాలని కష్టపడే అధికారులు, సిబ్బంది కొంత నిరుత్సాహపడే అవకాశం లేకపోలేదు. ఇల్లందు, టేకులపల్లి, కామేపల్లి, కారేపల్లి, గార్ల, బయ్యారం, ఆళ్లపల్లి, గుండాల మండలాలు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్నాయి. ఈ మండలాలలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లోనే క్రయవిక్రయాలు జరపాల్సి ఉంటుంది. కానీ ఆయా మండలాలలోని లైసెన్సు కలిగిన వ్యాపారస్తులు కొంతమేర ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. లైసెన్స్ ఉన్న వ్యాపారులు మార్కెట్ యార్డ్ కు ఆదాయం సమకూర్చేందుకు పూర్తిగా సహకరిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ యార్డు ద్వారా ఎలాంటి లైసెన్స్ లేకుండా రైతుల పంటలను క్రయవిక్రయాలు భారీగానే జరుగుతున్నాయనేది వాస్తవం. సంబంధిత మార్కెట్ యార్డు అధికారులు ఆయా మండలాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి వారిపై కోరడ జులిపిస్తున్నారు. ముఖ్యంగా చిల్లర కౌంటర్ల నిర్వహకులు లైసెన్సులు లేని వారు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని సూచించడం జరుగుతుంది. అధికారుల మాటలను బేఖాతర్ చేస్తూ ఎలాంటి లైసెన్సులు లేకుండా దర్జాగా వ్యాపారాలు కొనసాగించడం విశేషం. ఒకవేళ అధికారులు ఆయా చిల్లర కౌంటర్ల నిర్వహకుల వద్దకు వెళ్లి మీరు లైసెన్సు లేకుండా వ్యాపారం చేయవద్దని, ఇల్లీగల్ గా వ్యాపారం చేస్తున్నందుకు జరిమానా విధిస్తున్నామని నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. కానీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అనుమతులు లేని చిల్లర కౌంటర్ల నిర్వాహకులు ఒక్క అడుగు ముందుకు వేసి జరిమానాలు విధించిన అధికారులపై పరోక్ష బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇలా ప్రభుత్వ శాఖ అధికారులను ఇబ్బందులకు గురి చేయడం వల్ల తాము విధులు నిర్వహించలేమని, పైగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చే ఆదాయానికి గండి పడే అవకాశం లేకపోలేదని అధికారులు పేర్కొంటున్నారు. వానకాలం పంట కొనుగోళ్లు ప్రారంభమయ్యే సమయంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇల్లందు, వైరా, పినపాక ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రదానంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యాపారస్తులందరూ సహకరిస్తేనే మార్కెట్ యార్డు ఆర్థికంగా బలోపేతం అవుతుందని, మార్కెట్ యార్డును బ్రతికించమని కోరడం జరిగింది. అయినా గాని కొందరు అనుమతులు లేకుండా చిల్లర కౌంటర్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి భారీగానే గండి కొడుతున్నట్లు సమాచారం.



### లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తే చర్యలు

**సుచిత్ర, స్పెషల్ గ్రేడ్ 1 సెక్రటరీ, వ్యవసాయ మార్కెట్ యార్డు, ఇల్లందు**

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో గల మండలాలలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే వారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. లైసెన్స్ లేకుండా క్రయవిక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వ్యాపారులు మార్కెట్ యార్డ్ కు పూర్తిగా సహకరిస్తే ఆర్థిక వనరులు చేకూరే అవకాశముంది. వ్యాపారస్తులందరూ సహకరించాలి. లైసెన్సులు లేకుండా కౌంటర్లు ఏర్పాటు చేస్తే తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించడం పాటు కేసులు సైతం నమోదు చేస్తాం.

**పరోక్ష బెదిరింపుల వెనుక మతలబేంటి?**

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో విధులు నిర్వహించే అధికారుల పట్ల లైసెన్స్ లేని చిల్లర కౌంటర్ల నిర్వహకుల వైఖరి సరిగ్గా లేదనే ఆరోపణలు ఉన్నాయి. సోమవారం ఇల్లందు మార్కెట్ యార్డ్ అధికారులు లైసెన్స్ లేకుండా క్రయవిక్రయాలు జరుగుతుండడంతో తనిఖీలు నిర్వహించి జరిమానా విధించడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ సదరు లైసెన్స్ లేని చిల్లర కౌంటర్ నిర్వాహకుడు అధికారులపై పరోక్ష బెదిరింపులకు పాల్పడుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అసలు విధులను నిర్వహిస్తున్న అధికారుల పట్ల ఇలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.





# కేటీపీఎస్‌లో సిండికేట్ బూడిద మాఫియా ఆగడాలు

- బూడిద సిండికేట్ లో కలుస్తావా లేక చస్తావా
- పోలీస్ స్టేషన్‌కు చేరిన బాధితుడు





**పాల్వంచ(టౌన్), డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** తెలంగాణ జెన్‌కో పరిధిలో ఇటీవల నిర్వహించిన పాండ్ యాష్(బూడిద) టెండర్లలో భాగంగా,పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 స్టేజ్‌లు మరియు 7వ స్టేజ్‌కు సంబంధించిన బూడిద తరలింపు పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై కొందరు సిండికేట్ సభ్యులు తీవ్ర బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ మేరకు బాధిత కాంట్రాక్టర్ పాల్వంచ సీఐకి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు వివరాల ప్రకారం...పాల్వంచ మండలం పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన చర్ప అశోక్ 'అనిత ట్రైబల్ లేబర్ కాంట్రాక్టర్'అనే సంస్థ పేరుతో కాంట్రాక్టర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.కేటీపీఎస్ 5,6 స్టేజ్‌ల పాండ్ యాష్ తరలింపునకు సుమారు 100 మంది కాంట్రాక్టర్లకు అనుమతులు లభించగా,వారు గత రెండు నెలలుగా ఆయా చెరువుల నుంచి బూడిద తరలింపు పనులు చేస్తున్నారు.కాగా, చర్ప అశోక్ మాత్రం కేవలం 7వ స్టేజ్‌కు సంబంధించిన పాండ్ యాష్ మాత్రమే తరలిస్తున్నట్లు తెలిపారు.గత వారం రోజులుగా 5,6 స్టేజ్‌లకు చెందిన కొంతమంది కాంట్రాక్టర్లు కలిసి ఒక సిండికేట్‌గా ఏర్పడి,తనను కూడా అందులో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే తాను కొన్ని ఇటుక బట్టీల యజమానులతో బూడిద సరఫరా ఒప్పందాలు చేసుకున్నందున సిండికేట్‌లో చేరడం కుదరదని స్పష్టం చేసినట్లు తెలిపారు.తాను సరఫరా చేస్తున్న బూడిద 7వ స్టేజ్‌కు సంబంధించినదని,సిండికేట్ కార్యకలాపాలు 5,6 స్టేజ్‌లకే పరిమితమని వివరించినా వినిపించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సిండికేట్‌కు చెందిన వ్యక్తులు తన వద్దకు బూడిద కొనుగోలు చేసేందుకు వచ్చే లారీలను అడ్డగిస్తూ,"లారీ అద్దాలు పగలగొడతాం, అవసరమైతే లారీని తగలబెడతాం,మా మాట వినకపోతే నిన్ను చంపుతాం"అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా,తాను సిండికేట్‌లో చేరకపోతే తన తండ్రి చర్ప చిన్న రాములు (ప్రస్తుతం కేటీపీఎస్‌లో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్నారు)కు బదిలీ చేయిస్తామని కూడా బెదిరిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.తనను,తన కుటుంబ సభ్యులను బెదిరిస్తున్న సిండికేట్ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తనకు మరియు తన వ్యాపారానికి పూర్తి రక్షణ కల్పించాలని బాధిత కాంట్రాక్టర్ పోలీసులను కోరారు.

## మొక్కజొన్నకు కత్తెరకాటు

- మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏడిఏ,ఆత్మ కమిటీ చైర్మన్



**టేకులపల్లి,డిసెంబర్29,ప్రజాజ్యోతి:** మొక్కజొన్న పంటపై కత్తెర పురుగు పంజా విసురుతోంది ఏడిఏ లాల్చంద్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ అన్నారు.సోమవారం కుంటల గ్రామంలోని మొక్కజొన్న పంటను ఏడిఏ,ఆత్మ కమిటీ చైర్మన్ పరిశీలించి,రైతులకు తగు సూచనలు తెలిపారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉదృతి గమనించి దాని నివారణ కోసం ఇమమెక్టిన్ బెంజోయటు 0.4 లీటరు నీటికి,క్లోరాంత్రా నిప్రోలు 0.3 మిల్లీ లీ లీటరు నీటికి లేక 1500 పీపీఎం వేప నూనె ను పిచికారి చేయాలి అని రైతులకు సూచించారు. వ్యవసాయ కార్యాలయంలో 50 %రాయితీ పై వచ్చిన పెసర,మినుము విత్తనాలను ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ చేతల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, ఏఈఓ శ్రావణి పాల్గొన్నారు.

## ఆదివాసీలకు దుస్తుల పంపిణీ



**చర్ల, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం కొత్తగూడెం వికాస తరంగిణి ఆధ్వర్యంలో చర్ల మండలంలోని మారుమూల అటవీ గ్రామమైన కిష్టారంపాడు ఆదివాసీలకు హైదరాబాద్ కు చెందిన వినోద్, గౌతమ్, మధు లు 30 వేల విలువైన చీరలు, రగ్గులు, దుస్తుల పంపిణీ కార్యక్రమం వికాస తరంగిణి అధ్యక్షుడు గుంజి పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస తరంగణి జిల్లా అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడాడుతూ సేవ చేయడమే జీవితానికి అర్థం పరమార్థమని జిల్లాలో వికాస తరంగిణి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని మానవ సేవే మాధవ సేవన్నారు. ఆపదలో ఉన్న వారికి చేయూత గా నిలవడం మానవ ధర్మమని భవిష్యత్ లో సంస్థ తరపున మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యులు నాగేశ్వరరావు, బాబా, సరోజినీ ,పద్మ ,ఎడ్ల సత్తిబాబు, లవన్ కుమార్ రెడ్డి ,ప్రశాంత్, మణికంఠ, మడకం చందు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం






**చర్ల, డిసెంబర్ 29: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంను ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం సుందరయ్య కాలనీ కొయ్యూరులో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొయ్యూరు సర్పంచ్ కె రాజు పాల్గొన్నారు .ఈ సందర్భగా సర్పంచ్ కె రాజు మాట్లాడుతూ తను కూడా ఎన్ఎస్ఎస్ వాలంటీరుగా కొత్తపల్లి గ్రామంలో సేవలు అందించానాని విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు .ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎం నరేందర్ అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ జాతీయ సేవా పథకాన్ని వాటి విలువలను విద్యార్థికి ఉండవలసిన సేవాగుణం గూర్చి వివరిస్తూ విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. డిస్ట్రిక్ట్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ డైరీ ని క్రమం తప్పకుండా చదువుతూ వాటిలో ఉన్న మంచి అలవాటులను అలవర్చుకోవాలని సేవాగుణం విలువ కాలేజీ నుండి వచ్చిన తర్వాత క్యాంపు అయిపోయిన తర్వాత వాటిని సరి పోల్చుకోవాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ జి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా సమాజాభివృద్ధిలో భాగస్వాములను చేయాలని గ్రామంలో అమలుకొని ఉన్న మూఢ నమ్మకాలను తొలగించాలని రోజుకు ఒక కార్యక్రమం ద్వారా వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్ నరేందర్, డిస్టిక్ కోఆర్డినేటర్ వి కామేశ్వరరావు, కొయ్యూరు సర్పంచ్ కె రాజు, కొయ్యరు ఉపసర్పంచ్ రాజేశ్వరి, ఎన్ ఎస్ ఎస్ పిఓ జి సుధాకర్ , జిపిఎస్ హెడ్మాస్టర్ కే సత్యనారాయణ , కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 10 కేజీల ఐ ఈ డి బాంబు నిర్వీర్యం





**చర్ల , డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో సోమవారం డి ఆర్ జి బీజాపూర్ , పోలీస్ స్టేషన్ గంగలూర్ సంయుక్తంగా ముంగా–పెద్దకోర్మ ప్రాంతంలో ఆపరేషన్‌కు వెళ్లింది. ఆపరేషన్ సమయంలో మందుపాతర తొలగింపు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, మావోయిస్టులు అమర్చిన 10కిలోల ఐ ఈ డి ని ముంగా రోడ్డు నుండి కొంత దూరంలో ఉన్న ఫుట్ పాత్‌పై స్వాధీనం చేసుకున్నారు. భద్రతా ప్రమాణాలను అనుసరించి బి డి ఎస్ బీజాపూర్ బృందం ఐ ఈ డి ని అక్కడికక్కడే సురక్షితంగా ధ్వంసం చేసింది. భద్రతా దళాల అప్రమత్తత సత్వర చర్య కారణంగా మావోయిస్టుల దుష్ట కుట్రను బలగాలు భగ్నం చేశారు. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నాయి అని అధికారులు తెలిపారు .

## రెన్యూవల్ కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ కచ్చితం

- జీఎం పర్సనల్ కిరణ్ కుమార్



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 29 – ప్రజా జ్యోతి:** సింగరేణి సంస్థలో పని చేసి పదవీవిరమణ పొంది పెన్షన్ పొందే, సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులు 2026 సంవత్సరానికి గాను సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుటకు సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ రెన్యువల్ కోసం ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలి. కానీ ఇప్పటివరకు చాలా మంది మాజీ ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించలేదని జీఎం పర్సనల్ కిరణ్ కుమార్ తెలిపారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డుల మొత్తం 43,358 కార్డుదారులకు 81,595 లబ్దిదారులకు( ఉద్యోగి మరియు వారి భాగస్వామి) గాను ఇప్పటి వరకు 66,902మంది మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగినది అని మిగిలిన 14,693లబ్ది దారులు నిరాటంకమైన పెన్షన్ మరియు వైద్య సేవలు పొందటానికి లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని అన్నారు. సిఎంపిఎఫ్ పెన్షన్ కొరకు సింగరేణి వ్యాప్తముగా మొత్తం 88,100 పెన్షన్ దారులకు గాను ఇప్పటి వరకు 72,212 మంది పెన్షన్ దారులు మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగినది అని, ఇంకా 15,888 ( గోదావరిఖని రీజియన్: 9,800, కొత్తగూడెం రీజియన్ : 6,088) మంది పెన్షన్ దారులు పెన్షన్ పొందుటకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు.

## రాములవారి కళ్యాణ తలంబ్రాలకు పూజలు



**చర్ల, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం ఏప్రిల్ 27వ తేదీన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణంలో ఉపయోగించే గోటితో వలిచే తలంబ్రాల దాన్యం కు పూజాకార్యక్రమం నిర్వహించారు. సుజాతానగర్ లో ప్రత్యేకంగా పండించిన దాన్యంను ధర్మజాగరణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహ ప్రముఖ్ ఎంవి సుబ్రహ్మణ్యం, సాయిబాబాలు భక్తులచే గోటితో తలంబ్రాలకు ఉపయోగించే దాన్యంను బియ్యంగా మలిచేందుకు తీసుకువచ్చారు. దాన్యంకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చర్లతో పాటు పరిసర గ్రామాలకు పంపించి భక్తులచే వలిపించనున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సీతారామచంద్రుల కళ్యాణంకు ఉపయోగించే తలంబ్రాలను తమ చేతుల మీదుగా తయారు చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శేశెట్టి సాంబశివరావు – శారద దంపతులు, మంజుల, పెందుర్తి ఆంజనేయులు దంపతులు, దొంతు త్రినాద్ దంపతులు, బత్తుల వెంకటేశ్వరావు దంపతులు, మండల ధర్మజాగరణ హంసకాలిక కార్యకర్త కూరపాటి వీర్రాజు పాల్గొన్నారు.

# మావోయిస్టుల డంపు స్వాధీనం






**చర్ల, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ) :**ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని భోపాల్పట్నం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నిర్వహించిన సోదాల్లో కండ్లపర్తి క్యాంప్‌లోని సి ఆర్ పీ ఎఫ్ 214 బెటాలియన్ జిల్లా బలగాల సంయుక్త బృందం మావోయిస్టు కుట్రను భగ్నం చేసింది. ఈ ఆపరేషన్ సమయంలో కండ్లపర్తి రోడ్డుకు కొద్ది దూరంలో ఉన్న ఒక ఫుట్‌పాత్‌పై మావోయిస్టులు అమర్చిన సుమారు ఐదు కిలోగ్రాముల బరువున్న ఐ ఈ డి ని స్వాధీనం చేసుకున్నారు.భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సి ఆర్ పీ ఎఫ్ 214 బెటాలియన్‌కు చెందిన బి డి డి బృందం అక్కడికక్కడే ఐ ఈ డి ని సురక్షితంగా నిర్వీర్యం చేసింది. తదనంతరం, చుట్టుపక్కల ప్రాంతంలో క్షుణ్ణంగా గాలింపు చర్య ప్రారంభించగా , మావోయిస్టుల డంప్ ను స్వాధీనం చేసుకుంది.స్వాధీనం చేసుకున్న డంప్ నుంచి 20 బాణసంచా ముక్కలు, కాటన్ బాంబులు, వైర్‌లెస్ సెట్ బ్యాటరీలు, మొబైల్ బ్యాటరీలు , ఛార్జర్లు, కార్డెక్స్ వైర్లు , ప్రెజర్ స్విచ్‌లు, మావోయిస్టు యూనిఫాంలు, విద్యుత్ వైర్లు, వివిధ ఉపకరణాలు, టార్పాలిన్, మావోయిస్టు పత్రాలు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.భద్రతా దళాల అప్రమత్తత వేగవంతమైన చర్యల కారణంగా మావోయిస్టుల కుట్రను బలగాలు భగ్నం చేశాయి. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నాయి అని అధికారులు అన్నారు.

# నేడు వైకుంఠ ధాముని దివ్య దర్శనం

- **అర్ధరాత్రి తొలి అభిషేకం నిర్వహించనున్న భద్రాచలం తహసీల్దారు**

**భద్రాచలం, డిసెంబర్ 29,ప్రజాజ్యోతి :**నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు ఉత్తరద్వారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఉత్తర ద్వార దర్శనంకు ఏర్పాట్లు అధికార యంత్రాంగం పూర్తి చేసింది. డిసెంబర్ 20 నుంచి వైకుంద ఏకాదశి అధ్యయనోత్సవాలు సాగగా తొలి పది రోజుల పాటు పగల వత్తు ఉత్సవాలను నిర్వహించారు. పగల్పత్తు ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని సోమవారం రామాలయంలో తిరుమంగై ఆళ్వార్ పరమపదోత్సవం. వేద పఠనం గావించారు. కాగా సాయంసంధ్య వేళ పవిత్ర గౌతమీలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి హంసాలంకృత తెన్నపై ప్రవోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున ఉత్తరద్వారంలో వైకుంఠ రాముడు భక్తులకు దర్శనమువ్వనుండటంతో అందుకు అనుగుణంగా దేవస్థానం అదికారులు. ఏర్పాట్లను పూర్తి చేశారు. విద్యుత్ దీపాలంకరణలు, నెక్టార్ల ఏర్పాటుతో పాటు శ్రీరామనామంతో రామాలయం పరిసరాలు మారుమ్రోగుతున్నాయి. ఇదిలా ఉండగా మంగళవారం నుంచి రాపత్తు ఉత్సవాలు ప్రారంభం కానుండగా తొలి రోజున ఎఎస్పీ బంగ్లాలోని శ్రీరామరక్షా మండపంలో నిర్వహించను. ఉన్నారు.

# జామాయిల్ లోడు తగలడంతో కూలిన పోలీసు అవుట్ పోస్టు

- **యాత్రికులకు తప్పిన పెను ప్రమాదం**



**భద్రాచలం, డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :**భద్రాచలం కూనవరం రోడ్డులో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఏర్పాటు చేసిన పోలీసు అవుట్‌పోస్టుకి జామాయిల్ ట్రాక్టర్ లోడు తగలడంతో పడిపోయింది. పట్టణంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంకావడం, ఎక్కువగా ప్రజలు సంచరిస్తున్న సమయంలో అవుట్‌పోస్టు ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సమీపంలో ఉన్న కొందరు పరుగులు పెట్టడంతో తృటిలో ప్రమాదం తప్పింది.

# ఆది కర్మయోగికి ప్రశంసలు...





**చర్ల, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో జి .లక్ష్మణ్ కుమార్ అంటే తెలియని వారు ఎవరు ఉండరు లక్ష్మణ్ కుమార్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా జర్నలిస్టుగా, ఉపాధ్యాయుడిగా, గాయకుడిగా ,డైరెక్టర్ గా, సింగర్ గా, యాక్టర్ గా , ఉన్నత విద్యావంతుడుగా, ఇలా తమ యొక్క నైపుణ్యాన్ని తమదైన శైలిలో ప్రదర్శిస్తూ కవిగా రచయితగా ఎన్నో బహుమానాలు అవార్డులను గెలుచుకుంటూ ఎందరికో మండల వాసులకి ఆదర్శంగా నిలుస్తున్నారు. వరంగల్ లో పుట్టి పెరిగి భద్రాచలంలో ఉన్నత విద్యను అభ్యసించి తనకున్న నైపుణ్యంతో విద్యార్థతతో పలువురును ఆకర్షిస్తూ పలువురు ప్రశంసలు పొందుతూ నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉత్తమ కవిగా జాతీయ అవార్డు అందుకొని నవ యువ రచయితలకు కవులకు ఆదర్శప్రాయంగా మండల వాసులకు నిలుస్తున్నారు. ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఎఫ్ డి సి నిర్వహించిన బతుకమ్మ షార్ట్ ఫిలిం కాంపిటీషన్లో రాష్ట్రం మొత్తం నుంచి వందలాది షార్ట్ ఫిలిమ్స్ ని పంపించగా అందులో జి . లక్ష్మణ్ కుమార్ డైరెక్ట్ చేసిన "ఆది కర్మయోగి షార్ట్ ఫిలిం" ఎంపికై మండల వాసులకు పేరు తీసుకొచ్చింది. ఎంపికైన సందర్భంగా సోమవారం హైదరాబాదు లోని రవీంద్ర భారతి లోని ఎఫ్ డి సి లో సినిమా దర్శకులు దిల్ రాజు ఇతర దర్శకులు, ప్రభుత్వ అధికారులు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో తాను డైరెక్ట్ చేసిన ఆది కర్మయోగి షార్ట్ ఫిలిం నకు ప్రశంసా పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా జి . లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వందలాది షార్ట్ ఫిలిమ్స్ లో నేను పంపించిన షార్ట్ ఫిలిం ఎంపిక అవ్వటం ఆనందాన్నిచ్చిందని నా షార్ట్ ఫిలింలో నటించిన నటీనటులకు అభినందనలు తెలియజేస్తున్నానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా దర్శకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహించాలని ఆదివాసి యువతి యువకులను ప్రోత్సహించటం కోసం నవ దర్శకులను ప్రోత్సహించే లాగా కార్యక్రమాలు చేపట్టాలని అలా ప్రోత్సహించిన నాడు కనుమరుగవుతున్న ఎన్నో సమస్యలు ఎన్నో సంస్కృతులు సాంప్రదాయాలు వెలుగులోకి వస్తాయని దాని ద్వారా యువ దర్శకులకు యువ కవులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఉన్నారు. ఈ సందర్భంగా నా షార్ట్ ఫిలిం కి ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సినిమా దర్శకులు దిల్ రాజు బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని అన్నారు .ఈ లఘు చిత్రం, ఆదిఖర్మయోగి లో చర్ల మండలానికి చెందిన ఆదివాసి యువకులు కోర్సా శివప్రసాద్, కారం వైష్ణవి,మడివి మహేష్, తెల్లం కవిత, మీడియం అర్జున్, మునగల నానాజీ, దుబ్బ వినోద్, కుంజ అశోక్, లు నటించి మెప్పించారు, జి.లక్ష్మణ్ కుమార్ ఈ లఘు చిత్రానికి దర్శకత్వం వహించగా ప్రొడ్యూసర్ గా సరవనన్ వ్యవహరించారు, సాగర్ పర్యవేక్షణ లో చేశారు, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఆదివాసి యువకులు నటించడం ఆది కర్మయోగి లఘు చిత్రం రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రశంసలు అందుకోవడం పట్ల పలువురు ప్రశంసించారు.

# పల్లకీ పాదయాత్రగా భద్రాచలం చేరుకున్న ఎన్టీఆర్ కృష్ణా జిల్లా భక్తులు

- **13 ఏళ్లుగా ముక్కోటి రోజున రామదర్శనంకు వస్తున్న యాత్రికులు**



**భద్రాచలం, డిసెంబరు 29 ,ప్రజాజ్యోతి :**ఏపీలోని ఎన్టీఆర్ కృష్ణా జిల్లాకు చెందిన రామ భక్త బృందం సోమవారం పాదయాత్ర చేస్తూ రామయ్య పల్లకీ మోస్తూ భద్రాచలం చేరుకున్నారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకఠ ఏకాదశి మహోత్సవాన్ని కనులార వీక్షించేందుకు ప్రతి ఏటా వస్తుంటారు. ఇందులో భాగంగా ఐదు రోజుల క్రితం ఎన్టీఆర్ కృష్ణా జిల్లా సత్యాలపాడులో శ్రీరామభక్తుల పాదయాత్ర ప్రారంభం కాగా భద్రాచలం చేరుకొని రామయ్యను దర్శించుకున్నారు. 129 కి.మీ. పాదయాత్ర చేసి తాము ఉత్తర ద్వార దర్శనంను వీక్షించేందుకు ఎంతో భక్తిప్రపత్తులతో వారు వచ్చారు. మార్గమధ్యలో జై శ్రీరామ్ ...జైజై శ్రీరామ్ అంటూ రామనామస్మరణ చేస్తూ పూర్తి కాషాయ దుస్తులను ధరించి భక్తి ప్రపత్తులతో ఈ యాత్ర అద్యంతం నిర్వహించినట్లు భక్తులు తెలిపారు.

# సింజెంటా వారి సిమోడిస్ తో మిరప పంటలో అధిక దిగుబడులు




**జూలూరుపాడు, డిసెంబర్ 29 ప్రజా జ్యోతి:**జూలూరుపాడు మండల పరిధి లోని కాకర్ల గ్రామం రైతు వేదిక నందు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సింజెంటా కంపెనీ వారు రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా భద్రాద్రి కొత్తగూడెం డి.ఇ.ఒ. బాబూరావు, ఏ.డి.ఏ. సుధాకర్ రావు, ఏ.ఓ. దీపక్ ఆనంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో బాబురావు మాట్లాడుతూ సింజెంటా కంపెనీ వారు రైతులకు ప్రోత్సహకంగా చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అలేగే పంటలో వచ్చే పురుగు, తెగుళ్ల నుండి పంటను రక్షించుకోవాలని సూచించారు. తదనంతరం సిమోడిస్ లక్కీడ్రా నిర్వహించడం జరిగింది. గెలిచిన రైతులకి సిమోడిస్, మిరావిస్ మందులను బహుమతిగ ఇవ్వడం జరిగింది. సిమోడిస్ మోతాదు 240ఎం. ఎల్ /ఏసి ఉపయోగాలు -త్రిప్స్, నల్లికి,ఆదిక దిగుబడికి మిరావిస్ 200ఎం. ఎల్ /ఏసి-ఆంత్రాక్నోస్, కొమ్మకుల్లుడు, కాయమచ్చ, బుడిద తెగుళ్లకి పనిచేస్తుందని వివరించారు.

# బాల్య వివాహాలు నిర్మూలనకు అవగాహన కార్యక్రమం




**ములకలపల్లి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాలు మేరకు బాల్య వివాహాలు నిర్మలన కోసం 'బాల్ వివాహ ముక్తు భారత్' నివారణ 100 రోజుల కంపన్ లో భాగంగా సోమవారం రింగిరెడ్డిపల్లి గ్రామంలో పారాలిగల్ వాలంటరు కేసరి వీరభద్రం ఇంటింటికి తిరుగుతూ బాల్య వివాహాలు నిర్మూలనకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ కేసరి వీరభద్రం బాల్య వివాహలో కలిగే దుష్పరిమాణాలు గురించి బాలికలు యువత,వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహలు చట్టరీత్య నేరమని మరియు బాలికలకు వారి జీవితాన్ని ఆరోగ్యంగా చట్టబద్ధంగా మరియు సంతోషంగా గడిపేహక్కు వారికి ఉందని తెలియజేశారు. సమాచార హక్కు, కుటుంబ తగాదాలు న్యాయ సహాయం, ఎఫ్. ఐ ఆర్. మరియు న్యాయ సహాయం, మహిళల హక్కులు బాలబాలికల హక్కులు, కరపత్రాలు పంపిణీ చేశారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీసు వారి నెంబర్ 100, మరియు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హెల్ప్ లైన్ 15100 ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకటమ్మ, లక్ష్మి , తిరుపతమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భద్రాచలం ఐటీడీఏకు మంచి పేరుంది

- అధికారుల సమీక్ష సమావేశంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ వెల్లడి



**భద్రాచలం, డిసెంబర్ 29,ప్రజాజ్యోతి :**భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది వరకు ఐకమత్యంగా ఉండి విధి నిర్వహణలో కష్టపడి పని చేయడం వలన మన ఐటీడీఏకు రాష్ట్రంలోనే మంచి పేరు వచ్చిందని అందుకు అందరికీ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిఐ సమావేశం మందిరంలో ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో కానీ, కులాలలో కానీ అందరి కృషి వల్ల పదో తరగతిలో మంచి ఫలితాలు రావడం జరిగిందని, అలాగే ఐటీడీఏ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది కృషి వలన ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేయడం వలన గిరిజనుల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు భారతదేశ మొత్తానికి తెలిసేలా మన పేరు మారుమరోగిందని అన్నారు. క్రీడలలో కూడా మన విద్యార్థినీ విద్యార్థులు వివిధ క్రీడలలో రాణించడం వలన ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించామని, డైట్ చార్జెస్, చార్జెస్ కూడా సక్రమంగా విద్యార్థులకు అందుతున్నాయని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం శిక్షణలు అందించడం, ఎల్ ఎం ఎల్ డ్రైవింగ్ శిక్షణకు 30 మంది యువకులు ఎంపిక కావడం చాలా సంతోషమని, త్వరలో గ్రూప్స్ సంబంధించిన శిక్షణలు అందిస్తామని, ఎమ్మెస్ ఏం ఇ యూనిట్ మహిళలకు వివిధ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పు కోవడానికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించామని అన్నారు. గిరిజనులకు ఆరోగ్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని, ఎవరు కల్చర్ మరియు కోయ భాష అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. అలాగే గిరిజనుల యొక్క ఇలవేల్పుల గోత్రాల గురించి కూడా బుక్లెట్ రూపొందిస్తున్నామని, త్వరలో జిసిసి ఆధ్వర్యంలో నడిచే గిరి బజారులో గిరి మాల్ట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. గిరిజనులకు మరిన్ని సేవలు అందించడానికి వచ్చే సంవత్సరం ప్రత్యేకంగా ప్రణాళికల రూపొందించి వారి అభివృద్ధికి దోహదపడడానికి ఇదే స్ఫూర్తితో సిబ్బంది అందరూ సమయపాలన పాటించి పనిచేసి అందరి మన్ననలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏవో సున్నం రాంబాబు, డి టి ఆర్ వై ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డిఎం జిసిసి సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, వివిధ శాఖల పర్యవేక్షకులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని గోల్డెన్ జూబ్లీ వేడుక విజయవంతం

- ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల 50వ వార్షికోత్సవం (గోల్డెన్ జూబ్లీ)ను ఘనంగా,విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.కిన్నెరసాని గురుకులానికి పూర్వ వైభవం తిరిగి రావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.నిన్న జరిగిన గోల్డెన్ జూబ్లీ వేడుకకు దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించారని కార్యక్రమ కన్వీనర్ నల్లాన్ చక్రవర్తుల చక్రవర్తి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల పూర్తి వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పటేల్ కోరినట్లు ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ తెలిపారు. అలాగే ఈ వేడుకలు ఇతర గురుకుల పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తాయని కో-కన్వీనర్ తేజావత్ పీక్ల నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్,ఖాదర్,రమేష్ రెడ్డి, శ్రీనివాస్ కుమార్,వజ్జా శివ,కత్తి శ్రీను,గురుకుల అసిస్టెంట్ సెక్రటరీ బి.కృష్ణ,ధారవాత్ వెంకన్న, కుంజా రాజేష్,రాణా ప్రతాప్,రవి రాథోడ్,వాసం రామకృష్ణ,గొంది వెంకటేశ్వర్లు, పడిగా సత్యనారాయణ,పూనెం శివ,తావురియా,తేజావత్ మోహన్,మంజ్య, రమేష్ రాథోడ్,అశోక్, వీరన్న,శోభన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి, సీతారామచంద్రస్వామి ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి





**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ):**అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉదయం నుంచే ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు, త్రాగునీరు, స్వచ్ఛత, శాంతి భద్రతలపై ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.అలాగే, గ్రామంలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో కూడా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశముండటంతో ఆలయ పరిసరాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

**వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యత:**హిందూ ధర్మంలో వైకుంఠ ఏకాదశికి విశేష ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున శ్రీ మహావిష్ణువును భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటే పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఉత్తర ద్వార దర్శనం చేయడం ద్వారా మోక్షప్రాప్తి కలుగుతుందని నమ్మకం. అందుకే ఈ పవిత్ర దినాన భక్తులు విశేష సంఖ్యలో ఆలయాలకు తరలివస్తుంటారు.భక్తులు ఈ పవిత్ర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:** మండలంలోని మామిడిగూడెం పంచాయతీ చింతలపూడి గ్రామానికి చెందిన బిజ్జ కనకరాజు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. సోమవారం వారి కుటుంబానికి సర్పంచ్ ఈసం బాలకృష్ణ తన వంతుగా రూ. 5వేలు, గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఈసం బాలకృష్ణ పంచాయతీలోని కుటుంబాలకు అండగా ఉంటూ తన వంతు సహాయం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వలస కూలీలకు అండగా సర్పంచ్ బానోత్ పూల్ బంతి రవి

**టేకులపల్లి,డిసెంబర్29,ప్రజాజ్యోతి:**మండలంలో ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామ పంచాయతీ, శాంతినగర్ గ్రామంలో మహారాష్ట్రనుంచి వలస వచ్చిన కూలీలు ఇల్లుగా డేరాలు కట్టుకొని నివసిస్తున్నారు.సోమవారం ప్రమాదవశాత్తు కట్టెల పోయిలో నుంచి మంటలు ఎగిసి డేరాకు అంటుకొని వారి యొక్క దుస్తులు, దుప్పట్లు,నిత్యవసర సరుకులు,కొంత నగదు అన్నీ కూడా మంటలో దగ్నమయ్యాయి.విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పూల్ బంతి,రవి సంఘటన స్థలానికి చేరుకొని వారిని పరామర్శించి వారికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం,దుస్తులు, దుప్పట్లు,నిత్య అవసర సరుకులను అన్ని కూడా వారికి వెంటనే సమకూర్చి వారు నివసించేందుకు సదుపాయం కల్పించారు. వారి తో పాటు గుగులోత్ శ్రీను 3000/-, హెచ్ పి పెట్రోల్ బంక్ ఓనర్ లాకావత్ రాజశేఖర్ 2000 ఆర్థిక సహాయం అందించారు. సర్పంచ్ వెంట కాంగ్రెస్ నాయకులు బానోత్ రవి, లా కావత్ శివాలాల్, గుగులోత్ శ్రీను, లాకావత్ రాజశేఖర్, 7వార్డ్ మెంబర్ గుగులోత్ రాజా,కొర్ర వినోద్ చెర్రీ, మూడ్ వెంకటేష్,గుగులోత్ శ్రీను పాల్గొన్నారు.



# ఏడాది తరువాత రాసన్నగుట్టకు నీటి సౌకర్యం

- సోలార్ మోటార్ అందజేసిన ఎన్ఆర్ఐ





**ములకలపల్లి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి :** మండలంలోని రాసన్న గూడెం పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీ గూడెమైన రాసన్న గుట్టకు ఏడాది అనంతరం మళ్లీ నీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సుమారు 40 ఇండ్లు ఉన్న ఈ గూడెంలో గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్ ఆధారిత పంపు సెట్ గత ఏడాది నుంచి పనిచేయకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిలోమీటర్ దూరంలో ఉన్న వాగు, చెలిమెల నుంచి నీటిని పై ఆధార పడుతున్నారు. విషయాన్ని స్థానిక సర్పంచ్ మడకం విజయ మండల వాసి, ప్రస్తుతం వైరా పట్టణ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పుష్పాల రామారావు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎస్ఐ పుష్పాల రామారావు తన మిత్రుడు, ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ నెమలిపురి సీతారామారావు సహకారంతో సోలార్ వ్యవస్థకు మరమ్మతులు చేయించి, రూ.40 వేల వ్యయంతో నూతన పంపు సెట్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సీతారామారావు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీ యువత విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం రాసన్నగూడెం పంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాల యువతకు వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడకం విజయతో పాటు మండల ప్రముఖులు శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, పుష్పాల చందర్ రావు, కొండవీటి రాజారావు, పుష్పాల సాయి, పోతుగంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి తాళం పగలగొట్టి అక్రమ ప్రవేశం

- ఎస్సీబీ నగర్‌లో వివాదం

**కొత్తగూడెం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి ):**రామవరం ఎస్సీబీ నగర్ నివాసి గిడ్ల ఇమాన్యుల్‌కు చెందిన స్థలంలో అక్రమ ప్రవేశం, బెదిరింపుల ఘటన కలకలం రేపింది. పట్టణంలోని ఎస్సీబీ నగర్‌లో 876 గజాల స్థలంలో నిర్మితమైన ఒక గదికి సంబంధించి ఇంటి నెంబర్ 15-6-15/1/జి/1 కింద 2021–22, 2022–23 ఆర్థిక సంవత్సరాలకు గాను ఇంటి పన్ను కూడా చెల్లించినట్లు బాధితుడు తెలిపాడు. అయితే, కొన్ని రోజుల క్రితం చిట్టి రామవరం ఏరియాకు చెందిన జర్పుల మురళీకృష్ణ తన ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడి, అక్కడ ఉన్న సామాగ్రిని చెదరగొట్టి, గదిలో సిమెంట్ బస్తాలు నిల్వ చేసినట్లు ఇమాన్యుల్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ప్రశ్నించగా, “ఈ స్థలం నాదే” అంటూ దురుసుగా ప్రవర్తించి, చంపుతానని బెదిరించినట్లు ఆరోపించారు.ఈ ఫిర్యాదును స్వీకరించిన డి. ప్రతాప్ (కొత్తగూడెం టూ టౌన్ సీఐ) జర్పుల మురళీకృష్ణపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ఉచిత చేప పిల్లల పంపిణీ



**బూర్గంపహాడ్,డిసెంబర్29 (ప్రజా జ్యోతి ):**మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు మోరంపల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర అన్నారు. సోమవారం మోరంపల్లి బంజర్ గ్రామ పరిధిలోని ఊర చెరువులో ఉప సర్పంచ్ పొక్కుల రవితో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉచిత చేప పిల్లల పథకం మత్స్యవృత్తిదారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రోండా పుల్లారెడ్డి, నెల్లెల అప్పయ్య,బొర్రా శివయ్య పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయిస్తున్న చిల్లర కౌంటర్లపై అధికారుల దాడులు






**ఇల్లందు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:**ఇల్లందు పట్టణం, రొంపేడు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పత్తి, ధాన్యం విక్రయిస్తున్న ప్రైవేట్ కౌంటర్లపై ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఇరువురి వద్ద నుంచి రూ. 26800 మార్కెట్ ఫీజు తో పాటు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సులు తీసుకొని క్రయవిక్రయాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ 1 సెక్రటరీ సుచిత్ర, గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవలో ఆయనే ఆదర్శం

- ఎమ్మెల్యే జారే స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచ్
- గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడమే లక్ష్యం ......సర్పంచ్ కుంజా వినోద్
- హాలో శుభోదయం మన ఊరి కోసం మన సర్పంచ్ వినూత్న కార్యాక్రమానికి శ్రీకారం..
- శభాష్ సర్పంచ్ అంటూ ప్రశంసలు...







**ములకలపల్లి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి :** స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ స్ఫూర్తితో గ్రామంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టా రు సర్పంచ్ వినోద్. గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జగన్నాథపురం గ్రామ సర్పంచ్ కుంజా వినోద్ అన్నారు. సోమవారం హలో శుభోదయం మన ఊరికి మన సర్పంచ్ అంటూ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పంచాయతీ కార్మికులు, పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధులు, పరిసర ప్రాంతాలను పరిశీలించి, స్వయంగా చీపురు చేతపట్టి శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న షాపులు, ఇళ్ల ముందు పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఇకపై రోడ్లపై లేదా వీధుల్లో చెత్త వేయవద్దని, పంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్లలో మాత్రమే చెత్త వేయాలని షాపు యజమానులు, గ్రామస్తులకు సూచించారు. డస్ట్‌బిన్లలో వేసిన చెత్తను పంచాయతీ కార్మికులు క్రమం తప్పకుండా సేకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారి హలో శుభోదయం కార్యక్రామాన్ని ఆదర్శంగా తీసుకుని హలో శుభోదయం మన ఊరికి మన సర్పంచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడమే తన లక్ష్యమని కుంజా వినోద్ పేర్కొన్నారు. ఇందుకు గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి కృష్ణ,నాయకులు కొప్పుల రాంబాబు, వేముల మురళి, గుంటూరు సాయి, సురభి రాజేష్, గిరిబాబు,రామాచారి,కూరం రామక్రిష్ణ, జలగం రామరావు, మీడియం నారాయణ, సోయం బొడ్డప్ప, స్థానిక వార్డు సభ్యులు పిడియాల వెంకటేశ్వర్లు, పద్దం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో అధికారుల ఉదాసీనతతో

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..

- మొర్రేడు వాగు ఒడ్డున లారీలలోకి ఎత్తడానికి సిద్ధంగా ఉన్న ఇసుక కుప్పలు...





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:**పాల్వంచ మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుం గలో తొక్కి, అధికారుల కళ్లు గప్పి ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తూ కొందరు వ్యక్తులు కాసుల వేటలో పడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపం మాఫియాకు వరంగా మారుతోందని స్థానికులు మండిపడుతున్నారు. పాల్వంచ కుంటినాగులగూడెం సమీపంలోని ముర్రేడు వాగు ఒడ్డున ప్రస్తుతం సుమారు నాలుగు లారీలకు సరిపడ ఇసుక నిల్వలు సిద్ధంగా ఉన్నాయి. మాఫి యా ముఠా తొలుత ట్రాక్టర్ల ద్వారా వాగు నుంచి ఇసుకను తీసి ఒడ్డున కుప్పలుగా పోస్తున్నారు, అనంతరం చీకటి పడగానే లేదా అధికారుల కళ్లు గప్పి జేసీబీలతో లారీల్లోకి నింపి ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. కుంటినాగులగూడెం పెట్రోల్ బంక్ సమీపంలోనే ఈ లారీలు, జేసీబీలు తిష్టవేసి ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**అధికారుల ఉదాసీనతపై అనుమానాలు...**

ప్రస్తుతం రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగం భద్రాచలం ముక్కోటి ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమై ఉండటాన్ని ఇసుక మాఫియా ఆసరాగా చేసుకుంటోంది.

**★ నిన్నటి రోజున ముల్కలపల్లి మండలం సీతారాంపురంలో 6 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసిన అధికారులు, ఇక్కడ బహిరంగంగా జరుగుతున్న దందాను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.**

**★ గతంలో వరుసగా మూడు కేసులు నమోదైతే పిడి (PD) యాక్ట్ నమోదు చేయడం లేదా రౌడీ షీట్ ఓపెన్ చేసే నిబంధనలు ఉన్నప్పటికీ, సదరు ఇసుక డాన్ విషయంలో పోలీసులు ఎందుకు మెతకవైఖరి ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు.**

**ప్రభుత్వ ఖజానాకు గండి...**

ఎటువంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు ఎగ్గొడుతూ లక్షల రూపాయల విలువైన ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక లేదా మట్టి ఏదో ఒక రూపంలో అక్రమ రవాణా నిరంతరం సాగుతూనే ఉంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కుంటినాగులగూడెం సమీపంలో సిద్ధంగా ఉన్న ఇసుక నిల్వలను సీజ్ చేయాలని, అక్రమ దందాకు పాల్పడుతున్న వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# రాజకీయ జోక్యానికి... పరాకాష్ట...



- సింగరేణి భవన్ లో యాజమాన్యం లేని సమావేశం
- అధికార సీట్లో ఐఎన్ టీయూసీ యూనియన్ నేతలు...
- ఇది రాజకీయ జోక్యానికి పరాకాష్టగా అభివర్ణిస్తున్న విశ్లేషకులు
- జీఎం (కోఆర్డినేషన్) స్థాయి అనుమతులేకుండా సాధ్యమేనా?
- అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పూర్తిస్థాయి సహకారమేనా?
- 'ఇది కార్మిక ఉద్యమం కాదు... రాజకీయ ఆధిపత్యం' – రియాజ్ అహ్మద్
- 'ఐఎన్ టీయూసీ నేతల తీరుకు ఇది పరాకాష్ట' – మిర్యాల రాజిరెడ్డి
- 'అనైతికం, అదుపుతప్పిన పాలనా' – సీతారామయ్య
- సంబంధిత అధికారులపై చర్యలకు డిమాండ్

**"సింగరేణి భవన్ లోని అత్యున్నత కాన్ఫరెన్స్ హాల్ లో కనిపిస్తున్న ఈ దృశ్యంలో యాజమాన్యం నిర్వహించిన సమావేశం ఏదీ లేదు. అక్కడ కూర్చున్నది సంస్థ చైర్మన్ స్థాయి అధికారి కాదు, డైరెక్టర్ (పా) స్థాయి అధికారి అసలు కానే కాదు. అక్కడ దర్జాగా కూర్చొని ముచ్చటిస్తున్న వాళ్ళు ఒక ప్రాతినిధ్య ఐఎన్ టీయూసీ ట్రేడ్ యూనియన్ కు చెందిన నేతలు, వారి అనుచరులే. సింగరేణి పరిపాలనకు కేంద్రబిందువైన నడిమధ్య కాన్ఫరెన్స్ హాల్ లోని ఈ దృశ్యం.. సంస్థలో రాజకీయ జోక్యం ఏ స్థాయికి చేరిందో చెప్పే బలమైన సంకేతంగా మారిందని కార్మిక వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి."**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,

అయితే ఆ యూనియన్ నేతల కోరిక మేరకు ఈ వ్యవహారానికి తలుపు తెరిచింది అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ కాగా, దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది సాక్షాత్తు జీఎం (కోఆర్డినేషన్) స్థాయి అధికారేనన్న సమాచారం తెలుస్తోంది. దీంతో ఇది యాదృచ్ఛికంగా జరిగిన సమావేశం కాదని, కొందరి అధికారుల సహకారంతోనే సింగరేణి వ్యవస్థలో రాజకీయ జోక్యానికి మార్గం వేసినట్టేనన్న ఆరోపణలు బలపడుతున్నాయి. సంస్థ వ్యవస్థాత్మక వైఫల్యం, రాజకీయ అహంకారం కలగలిపిన ఫలితమే ఈ దుస్సాహసానికి కారణమని విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

**రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సమావేశం..**

గత శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ అధికారిక కాన్ఫరెన్స్ హాల్ లో యాజమాన్యం లేకుండానే ఐఎన్ టీయూసీ యూనియన్ నేతలు నిర్వహించిన ఈ సమావేశం రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సమావేశంగా మిగిలిన కార్మిక నేతలు పేర్కొంటున్నారు. ఇది సింగరేణి చరిత్రలో ఎప్పుడూ చూడని పరిణామమని కొందరు అధికారులు సైతం అంటున్నారు. ఇక్కడ యాజమాన్యాధికారానికి ప్రతీకగా ఉండాల్సిన కేంద్ర సీటులో సీఎండీ గానీ, ఇతర ఉన్నతాధికారి గానీ లేకుండా...ఒక రాజకీయ పార్టీ కాంగ్రెస్ కి అనుబంధంగా ఉన్న ఐఎన్ టీయూసీ నేతలే సమావేశాన్ని నడిపించడం, సంస్థలో వాళ్ళ ఆధిపత్యాన్ని ఈ ప్రతీకగా బహిరంగ పరచడం తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో సింగరేణి భవన్ సాధారణ యూనియన్ కార్యాలయం కాదని, సీఎండీ, డైరెక్టర్లు, జీఎం స్థాయి కీలక సమీక్షలు జరిగే అత్యున్నత పరిపాలనా కేంద్రం అన్న విషయం తెలిసినా, అక్కడ యూనియన్ నేతలే యాజమాన్య పాత్రలో కూర్చోవడం ఏమి సంకేతం ఇస్తుందన్న ప్రశ్న తలెత్తుతోంది. అయితే దీనిని కార్మిక సమస్యలపై చర్చ పేరుతో జరిగిన సాధారణ సమావేశమని ఆ నేతలు పేర్కొంటున్న.. ఇది కచ్చితంగా అధికార వ్యవస్థను పక్కనపెట్టి రాజకీయ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ప్రయత్నమేనని ఆ యూనియన్ నేత బి. జనక్ ప్రసాద్ వైఖరి తెలిసిన వాళ్ళు బలంగా వాదిస్తున్నారు .

**అధికారుల బలహీనతలె ఆసరాగా..**

యాజమాన్య స్థాన చలనాలు, కొందరు అధికారుల బలహీనతలను ఆసరాగా చేసుకుని కొన్ని రాజకీయ ట్రేడ్ యూనియన్లు ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇది ఒక సంఘానికే ఇచ్చిన ప్రత్యేక వెసులుబాటా? లేక రేపు ఇతర యూనియన్లు కూడా ఇదే వేదికపై ఇదే హక్కులు కోరితే పరిస్థితి ఏమవుతుంది? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే ప్రభుత్వ రంగ సంస్థల్లో పాలనకు, నిబంధనలకు విలువ ఎక్కడ మిగులుతుంది? అన్న ప్రశ్నలు ఇప్పుడు సింగరేణి కార్మికుల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. అసలు ఈ సమావేశానికి అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు? ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? అన్న అంశాలపై ఇప్పటివరకు అధికారిక స్పష్టత లేకపోవడం సంస్థ పనితీరుపై అనుమానాలను మరింత పెంచుతోంది. సింగరేణి భవన్ లో యాజమాన్యం లేని ఈ సమావేశాన్ని ఇతర యూనియన్లు కూడా తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఇది రాజకీయ జోక్యానికి పరాకాష్టగా మారుతోందని, ఇప్పటికైనా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పష్టంగా స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**తీవ్రంగా ఖండిస్తున్నాం : మిర్యాల రాజిరెడ్డి (టీబీజీకేఎస్)**




అదే రోజు సింగరేణి భవన్ లో మెడికల్ బోర్డుతో ఇబ్బంది పడ్డ కార్మికుల సమస్యలు వివరించేందుకు మా సంఘం ప్రతినిధులతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్లతో కలిసి లోపలికి వెళ్లేందుకు అనుమతి కోరితే చాలా కష్టంగా ఇచ్చారు. అలాంటిది, ఒక సంఘానికి చెందిన సుమారు 30 మంది ప్రతినిధులకు సింగరేణి భవన్ లో, అదీ యాజమాన్యంలోని అత్యున్నత అధికారులు కూర్చునే మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహించుకునే అవకాశం ఎలా కల్పించారు? పైగా సీఎండీ స్థాయి అధికారి కూర్చునే సీటులోనే యూనియన్ నేతలు కూర్చుని సమావేశం పెట్టడం సింగరేణిలో పెరుగుతున్న రాజకీయ జోక్యానికి ఇది పరాకాష్ట. ఇది సాదాసీదా విషయం కాదు. దీనికి అనుమతి ఇచ్చిన వారిపై యాజమాన్యం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. కార్యాలయం లోనికి వేల్లెందుకే అనుమతి ఇవ్వని యాజమాన్యం కాన్ఫరెన్స్ హాల్ లో ఇలా సమావేశాలకు అవకాశం కల్పించడం తీవ్ర ఖండనీయమే.

**సంస్థ ఉన్నతిని మసకబారుస్తున్నారు : సీతారామయ్య (ఏఐటీయూసీ)**



యూనియన్ నేతలు బొగ్గు బావల వద్ద మీటింగ్ లు పెట్టుకోవాలన్నా యాజమాన్యం సాధారణంగా పర్మిషన్ ఇవ్వదు. అలాంటిది సింగరేణి భవన్ లో ఒకే సంఘానికి చెందిన 30 మందికి పైగా నేతలకు, అదీ కాన్ఫరెన్స్ హాల్ లో, యాజమాన్య హోదాలో కూర్చుని సమావేశం నిర్వహించుకునే అవకాశం ఎలా కల్పించారు? దీనిని యాజమాన్యం ఎలా చూస్తూ ఊరుకుంటోంది? అసలు దీనికి అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరో తేల్చి, వారిని వెంటనే సస్పెండ్ చేయాలి. ఐఎన్ టీయూసీ నేతలు మితిమీరిన జోక్యంతో సింగరేణిని అభాసుపాలు చేస్తున్నారు. ఇతర సంఘాలు హామీల అమలుపై పనిచేస్తుంటే, వీరు సింగరేణి భవన్ లాంటి ప్రదేశాల్లో సమావేశాలు పెట్టుకుని అన్ని హామీలూ తామే నెరవేర్చినట్టు చెప్పుకోవడం సరికాదు. సింగరేణి భవన్ లో ఇంత పెద్ద స్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేయడం అనైతికం. కాంగ్రెస్ నాయకుల అండదండలతో ఐఎన్ టీయూసీ వాళ్ళు సంస్థ ఉన్నతిని మసకబారుస్తున్నారు.

**పాలన పూర్తిగా చేతులు జారినట్టే : రియాజ్ అహ్మద్ (హెచ్ఎంఎస్)**



"సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశం కార్మిక సమస్యలపై కాదు. అధికార వ్యవస్థపై ఆధిపత్యం చాటే ప్రయత్నంగా కనిపిస్తోంది". కార్మికుల సమస్యలు నిజంగా పరిష్కరించాలంటే గనుల వద్ద, పని స్థలాల్లో చర్చలు జరగాలి. కానీ హెడ్ క్వార్టర్స్ లో, అదీ యాజమాన్యం కూర్చునే వేదికల్లో సమావేశాలు పెట్టడం ద్వారా 'మేమే యాజమాన్యం' అన్న సంకేతాన్ని పంపిస్తున్నారు. ఇది సంస్థలో ఉన్న అధికారులను నిర్వీర్యం చేసే ప్రమాదకర ధోరణి. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే, రేపు కార్మికులకు సమస్యలు వచ్చినా బాధ్యత ఎవరు తీసుకుంటారన్నది స్పష్టంగా ఉండదు. మీటింగ్ పెట్టుకునేలా అనుమతించడం పరిపాలనా వైఫల్యమే కాదు, ప్రమాదకర సంకేతం కూడా. దీనికి అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరో బయటపెట్టి, వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే సింగరేణిలో పాలన పూర్తిగా చేతులు జారినట్టే.

# అలలపై నా స్వామి!





● భద్రగిరిలో వైభవంగా తెప్పోత్సవం ● ఊరేగింపుగా గోదావరి తీరానికి రామయ్య ● వేదమంత్రోచ్ఛరణలతో హంస వాహనంలో వేంచేపు ● సాయంత్రం 6-01 గంటలకు మొదలైన వేడుక ● గంటపాటు కొనసాగిన జలవిహారం ● గోదావరి తీరానికి పోటెత్తిన భక్తులు

**భద్రాచలం ,డిసెంబర్ 29,ప్రజా జ్యోతి :**వేద పండితుల మంత్రోచ్ఛరణలు, భక్త జనుల జయజయ ధ్వానాల నడుమ సీతాలక్ష్మణ సమేతుడైన రామ చంద్రస్వామి గోదావరిలో జల విహారం చేశారు. రాములోరి నదీ విహారంతో గోదావరి తల్లి పులకించగా ఈ దృశ్యాలను చూస్తూ భక్తులు రామనామ స్మరణ చేశారు. దీంతో భద్రగిరి క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం కనుల పండుగగా సాగింది.

## దర్బార్ సేవ అనంతరం..

పగల్ పత్తు ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తుల వద్ద విశ్వక్సేన పూజ, పుణ్యావాచనం చేశారు. ఉదయం సేవాకాలం, తిరుమంగై ఆళ్వార్ పరమప దోత్సవం జరిపించారు. మధ్యాహ్నం రాజభోగం, శాత్తుమురై, పూర్ణ శరణాగతితో పగల్ పత్తు వేడుక ముగిసింది. గర్భగుడిలో ప్రభుత్వోత్సవం(దర్బార్ సేవ) నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ స్వామివారిని ఊరేగిం పుగా గోదావరి తీరానికి తీసుకెళ్లారు. పల్లకీ ముం దు పలువురు కోలాటమాడుతుండగా, స్వామి వారిని దర్శించుకునేందుకు దారి పొడవునా భక్తులు బారులుదీరారు. గోదావరి తీరానికి చేరాక అర్చకులు పుణ్యజలాలతో హంస వాహనాన్ని సంప్రోక్షణ చేశారు. ఆ తర్వాత స్వామి వారిని హంసవాహనం లో ఏర్పాటు చేసిన పచ్చిపూల మండపంలో తూర్పు ముఖంగా వేంచేపు చేశారు. ఈ సందర్భం గా వేదపండితులు చతుర్వేదాలు, నాళాయిర దివ్య ప్రబంధం, పంచసూత్రాలు, స్తోత్రాలు పఠించారు. అనంతరం మంగళహారతి, చక్రపొంగలి నివేదనతో పాటు సుమారు గంట పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా హారతి ఇచ్చి దర్శనానికి అనుమతి





ఇచ్చారు.

## ఉత్తర ముఖంగా..

ఆగమ శాస్త్ర పూజాదికాలు పూర్తయ్యాక సాయం త్రం 6–07 గంటల సమయంలో ఉత్తర ముఖంగా గోదావరి నదిలో హంస వాహనం కదిలింది. విద్యు ద్దీప కాంతులతో ధగ ధగా మెరుస్తున్న హంస వాహనం, అందులో ఆశీనులైన సీతారాములను చూసేందుకు భక్తులు పోటీ పడ్డారు. తెప్పోత్సవం మొదలైన వెంటనే నదికి ఆవలి తీరంలో బాణసంచా కాల్చడం ప్రారంభమైంది. ఒక్కో పరిక్రమాణానికి సగటున 10 నిమిషాల సమయం పట్టింది. మొత్తంగా ఆరు పరిక్రమణాలు రాత్రి 7–01 గం టలకు పూర్తయ్యాయి. తెప్పోత్సవం ముగిసిన అనంతరం సీతారాములను తిరిగి ఆలయానికి తీసుకొచ్చారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తెప్పోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరి తీరం లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. ఏరు ఉత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వేదికపై శాస్త్రీయ, గిరిజన సంప్రదాయ నృత్య ప్రదర్శనలు నిర్వహిం చారు. తెప్పోత్సవానికి పల్లకీలో స్వామి వారు వెళ్లే సమయంలో పల్లకీ ముందు వివిధ కోలాట సంస్థల ఆధ్వర్యంలో మహిళలు చేసిన ప్రదర్శనలు విశేషం గా ఆకట్టుకున్నాయి. పురుషోత్తపట్నం నుంచి వచ్చిన మహిళల బృందం చేసిన డప్పు నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కట్టుదిట్టమైన భద్రత..

తెప్పోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవే క్షించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంక ట్రావు, కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ తదితరులు హాజరయ్యారు.









